## 18

# సిలువకు సంబంధించినవి

## ఎఫెసీయులకు 5:21-32

*“... అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత ...” (ఎఫెసీయులకు 5:25, 26).*

దేవుడు పాపులను సిలువ యొద్ద మాత్రమే కలుస్తున్నాడు. ఎలాగైనా, దేవుని యొక్క ఆశీర్వాదములు దేవుని నిబంధనల మీదనే పొందవలయును – మన నిబంధనలవలన కాదు. మన హృదయముల మధ్యలో మనము సిలువను నాటుకొనవలయును, మరియు అప్పుడు దేవుడు మనలను ఆయన యొక్క రక్షణ మధ్యలో నాటును.

సిలువ, కేంద్రమైయుంది; దానికి సంబంధించినవి సర్వోచ్చమైయున్నవి. ఒక సూటు కొనడానికి నీవు డబ్బులు ఖర్చుపెట్టినట్టయితే దానినుండి నీకు కలిగే మేలు ఏమంటే, ఆ సూటును ధరించుకోడమే. మందు స్వస్థపరచును, కాని దానిని నీవు తీసుకొన్నప్పుడు మాత్రమే. సీసాలలోనే మందులు ఉంచబడితే అవి వ్యర్థము. పౌలు యిలా చెప్పాడు, “... క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము (శక్తిని కోల్పోకుండా) కాకుండునట్లు, వాక్చాతుర్యము లేకుండా సువార్త ప్రకటించుట ...” (1 కొరింథీయులకు 1:17). అందులో శక్తి ఉన్నది, కాని మనము దానితో కలవవలయును.

### క్రొత్త నిబంధన

“ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన (ఒడంబడిక)” అని యేసు చెప్పాడు (మత్తయి 26:28). బైబిలు రక్తమును గూర్చిన గ్రంథము. “రక్తము” అను పదము దాదాపు 400 సార్లు చెప్పబడింది. మనము కూడా ఆ రక్తముతో కలిసియుండుటకు గర్వించవలసినవారమా? దైవ ప్రేరేపణలేని మనుష్యులు బైబిలును వ్రాసారా, వారు దానిని సూర్యుని వెలుతురుతో కప్పి ఉండేవారు; దేవుడే, దానిని వ్రాసినది, రక్తముతో దానిని స్థిరపరచినది.

క్రీస్తు యొక్క సిలువ ఓడిపోయినదని మరియు పునరుత్థానము విజయం పొందినదని చాలామంది చెప్పుదురు. క్రొత్త నిబంధన మాత్రమే ఆయన *మరణమును* విజయముగా బయలుపరుస్తుంది. క్రొత్త నిబంధన లేక ఒడంబడికకు యేసు మధ్యవర్తియని హెబ్రీయులకు 9:15, 16 చిత్రిస్తున్నది. ఒక నిబంధన (లేకా వీలునామా) మరణమును బట్టే మంచిదైయుంటుంది. మరణము మీద అపవాదికి

ఉన్న శక్తిని యేసు తన మరణము ద్వారా తీసుకొన్నారు. పునరుత్థానము మరణము యొక్క విలువలను తెలుపుతుంది! యేసు సిలువ దగ్గర జయించాడు. "... సిలువకు మేకులతో కొట్టి, దాని మీద చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డము లేకుండా దానిని ఎత్తివేసి ... ఆయన ప్రధానులను, అధికారులను నిరాయుధులునుగా చేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుక కనుపరచెను" అని పౌలు చెప్పాడు (కొలస్సయులకు 2:14, 15).

లేఖనములలోని ముఖ్యాంశము యేసు. ప్రతి లేఖనములో యేసును పరోక్షముగా నీవు కనుగొనవచ్చు. "జీవ వాక్యము" "వ్రాయబడిన వాక్యములో" మాత్రమే కనుగొనగలము.

కేవలము క్రైస్తవులముగా ఉందాము, *జీవితాంతము!* అధికారమును గూర్చిన సమస్య: బైబిలును అనుసరించడమా, లేదా? క్రీస్తు యొక్క సంఘములో సభ్యులుగా మాత్రం ఉందాం ... దానికి ఎక్కువగా కాక, తక్కువగా కాకుండా మొదటి శతాబ్దములోని సంఘమునందు సభ్యునిగా ఉండుటకు ఇష్టపడుదువా? నీవు అలాగుండవచ్చు! ఆయన వాక్యమును నీవు అనుసరిస్తే, దేవుడు నిన్ను దానితో చేర్చును.

## క్రొత్త నిబంధన సంఘం

సువార్తలు యేసు మీద దృష్టి ఉంచుతాయి; అపొస్తలుల కార్యములనుండి ప్రకటన గ్రంథమువరకు ఆయన సంఘము మీద దృష్టి ఉంచబడింది. యేసు తన సంఘమును కట్టతానని పేతురుతో చెప్పాడు (మత్తయి 16:13–20). ఆయన తన స్వంత రక్తముతో సంఘమును కొన్నాడు (అపొస్తలుల కార్యములు 20:28). ఆయన సంఘమును ప్రేమించి దాని కొరకు తన్ను తాను సమర్పించు కొన్నాడు (ఎఫెసీయులకు 5:22–30). ఒక భర్త తన భార్యను ప్రేమించాలి, అటువలే యేసుకూడా తన సంఘమును ప్రేమించి మరియు తన్నుతాను సమర్పించుకొన్నాడు, అంత్య కాలమున ఒక మహిమగల సంఘమును తాను సమర్పించునట్లుగా తనను అప్పగించుకొన్నాడు (25–27 వచనాలు). ఆయన రక్తం యొక్క ఫలితాలు ఆయన సంఘమందు, సంఘము ద్వారా మరియు సంఘం చేతనే వస్తాయి.

క్రీస్తును ఆయన సంఘమునుండి నీవు వేరుపరచలేవు. భౌతికమైన క్రీస్తు శరీరము ఆత్మీయమైన క్రీస్తు శరీరమును కొన్నది. సంఘము "దేవుని యొక్క నిత్య కుటుంబము." భూమి మీద దానిని పోలినది మరొకటి లేదు. స్థానిక సంఘము పనిచేయునప్పుడు అది చేసే మంచిని భూమి మీద మరెవరైనా చేయలేరు. భూమిమీద యేసు విడిచిపెట్టి వెళ్ళినదంతా ఏమంటే, ఆయన సంఘమే. ఆయన మానవ కల్పిత సంస్థల కొరకు మరణించలేదు. సమస్తము పైన ఆయన శరీరమును సంఘమునకు శిరస్సుగా ఉన్నాడు (ఎఫెసీయులకు 1:22, 23; కొలొస్సయులకు 1:18). దేవుని యొక్క సంఘమునందు మాత్రమే ఐక్యత మరియు సమానత్వమును కనుగొనగలము. యేసు సిలువ ద్వారా మధ్యగోడను పడగొట్టి మన ఉభయులను దేవునితో ఒక్క శరీరమందు సమాధానపరచినాడు (ఎఫెసీయులకు 2:13–22). సంఘము ఒక్కటే,

అనేక సంఘములు లేవు.

"సంఘము నిన్ను రక్షించదని" నీవు చెప్పవచ్చు! నిజమే! క్రీస్తే మన రక్షకుడు – సంఘము రక్షించబడినవారి సమూహము. రక్షింపబడినవారు సంఘములో చేర్చబడుదురు (అపొస్తలుల కార్యములు 2:41–47). నీవు రక్షింపబడినట్లైతే, నీవు చేర్చబడేయున్నావు; నీవు చేర్చబడియున్నట్లైతే, నీవు రక్షింపబడియున్నావు. దేవుడు మరచి పోడు. *సంఘమునకు వెలుపల రక్షింపబడినవారు లేరు.* నీవు క్రీస్తుని ప్రకటించినప్పుడు, సంఘమును నీవు పొందుదువు. సంఘము సార్వత్రికం, క్రీస్తు యొక్క సంఘములో సభ్యునిగా జీవించుటకు స్థానిక సంఘములో ఉత్సాహమైన సభ్యునిగా ఉండుటయే. స్థానిక సంఘము మాత్రమే స్థిరమైనది, భూమిపైన రక్షణ కలిగినది సురక్షితమైనది.

కొంతమంది "నేను మత సంస్థలకు వ్యతిరేకం" అని చెప్పుదురు! అప్పుడు వారు "సంస్థ లేని మతము" సంబంధించిన వారా? నేను ఇలా కూడా విన్నాను, "నేను క్రీస్తును ప్రేమించుదును, కాని సంఘమును తిరస్కరించుదును." ఇది లేఖనానుసారమైనది కాదు లేక కారణ యుక్తమైనది కాదు. సంతోషముగా వివాహము చేసుకొన్న పురుషుల యొక్క గొప్ప సంతోషము వారి భార్యలయందే. వారు తమనుబట్టికాక తమ భార్యలను బట్టియే అభినందనలు పొందుతారు. వారిలో కొందరు తమను తాము మాటలలోతో కూడ తమ పక్షమున వాదించుకోరు – కాని తమ భార్యలను ఎవరైనా హాని చేయుట కయినను లేదా వారికి వ్యతిరేఖముగా మాట్లాడుటకైనను అనుమతించరు! ఆయన పెండ్లి కుమార్తెయైన క్రీస్తు సంఘమునకు ఎవరైనా హాని చేసి దేవుని యెదుట నిలబడగలరా? అంత్యకాలమున, "కళంకమైనను ముడతయైనను, అట్టిది మరి ఏదైనను లేకుండ ..." మహిమగల ఒక సంఘముగా తన ఎదుట నిలువబెట్టుకొనును (ఎఫెసీయులకు 5:27).

## ప్రభువు దినము, ప్రభు రాత్రి భోజనం

ప్రభు రాత్రి భోజనం సిలువతో సంబంధం కలిగియుంది. ప్రతి ప్రభువు దినమున, అనగా ఆదివారమున ఆది సంఘము సమాజముగా కూడుటకు ఎడతెగక ఉన్నారు (అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 16:1, 2; చూడు అపొస్తలుల కార్యములు 2:42; హెబ్రీయులకు 10:25). సమాజము కూడుకొన్నప్పుడు ప్రభు రాత్రి భోజనము ఆచరించబడింది. క్రైస్తవుడు ఒంటరిగా పాలుపొందలేడు మరియు సమాజములో పాలుపొందవచ్చు. కూడుకొనని సంఘము నిలబడదు. ఒక సమాజంగా, సంఘము తనంతట తాను జీవము కలిగియున్నది (అపొస్తలుల కార్యములు 2:42).

సంఘము సమాజముగా కూడుకొన్నప్పుడు, క్రీస్తు అక్కడ హాజరవుతాడు! యేసు ఆతిథ్యమిచ్చువాడు, కాని అతిథి కాడు! ప్రభు రాత్రి భోజనం అనునది మనలను క్షమించే సంఘము యొక్క ఒక మత సంబంధ కార్యము కాదు – మనము క్షమింపబడినవారమని చాటించు జ్ఞాపక చిహ్నం. యేసు మాత్రమే ఒక ఆజ్ఞను కలిగియున్నాడు: "నన్ను వెంబడించుము." ఆయన మాత్రమే ఒక మనవి కలిగియున్నాడు: "నన్ను

జ్ఞాపకము చేసుకొనుము” (లూకా 22:19, 20; 1 కొరింథీయులకు 10:16; 11:23-26). ఆయనకు ఒక బైబిలున్నది, ఒక రొట్టి, ఒక పాత్ర, ఒక శరీరము, ఒక రక్తము, మరియు ఒక నిబంధన కలిగియున్నాడు. ఇక్కడ ఒక మంచి నియమము: ప్రతి ప్రభు దినమునందు ప్రభు రాత్రి భోజనము మరియు ప్రభు రాత్రి భోజనము లేకుండా ప్రభువు దినము లేదు! అందులో ఏవి ఉపయోగించబడినదో ఆలోచన చేయుము: పులియని రొట్టె మరియు ద్రాక్షారసము. ఈ చిహ్నములు ఆయన శరీరమును సూచిస్తున్నవి. రొట్టెకు మరియు పాత్రకు బదులుగా మరేదైనా ఉపయోగించుటకు ఆలోచించకూడని విషయము.

మతపరమైన సెలవు దినములపైన సంఘము ఎదుగలేదు, కాని ప్రభు రాత్రి భోజనమునుబట్టి అది ఎదుగుతుంది! ఇక్కడ తప్పిపోవుటవలన సంఘమును బలహీనమైనదిగాను రోగులనుగలదిగాను చేయుచున్నాం (1 కొరింథీయులకు 11:23-30). భూమి పైన గొప్ప జ్ఞాపకార్థమైన కార్యక్రమము ప్రభు రాత్రి భోజనము. ప్రతి సభ్యుడు అందులో పాలుపొందగలడు. దృష్టి వాక్యము మీద, సిలువ మీద, మరియు ఆయన క్షమాపణ మీదుంచవలయును! సభ్యులు తమను తామే పరీక్షించుకొనవలయును. సభ్యులు, “ఆయన వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు” (1 కొరింథీయులకు 11:26). ఈ కారణము చేతనే ఇంట లోనుండి బయటకు రాలేని వారికొరకు మనము ప్రభు బల్లను వారియొద్దకు తీసుకు వెళ్ళుతున్నాం. వారు కూడ, శరీరములో భాగము. సంఘమంతయు ఒక్కే చోట కూడకొని జ్ఞాపకము చేసుకోవలసిన ఒక కార్యము ప్రభు రాత్రి భోజనమే.

## బాప్తిస్మం

సిలువ మరలా సమాజము మధ్య స్థలములో ఉంచబడవలెను, మరియు చర్చి బిల్డింగు గోపురము మీద కాదు. యేసు రెండు క్రొవ్వొత్తుల మధ్య ఉన్న ఒక కెథీడ్రల్‌నందు సిలువ వేయబడలేదు, కాని ఇద్దరు దొంగల మధ్య ఒక సిలువ పైన వేయబడ్డాడు. మనమందరము ఒక ప్రశ్నను అడుగవలెను (మరియు సమాధానము), “రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?” లూకా 18:9-14నుండి సుంకరి ప్రార్థనలోనుండి కొంతమంది “పాపి యొక్క ప్రార్థనని” సలహా యిస్తారు, “దేవా, పాపినైన నన్ను కరుణించుము!” రక్షణకు ఇది మార్గమని వ్యక్తపరచినప్పుడు మనము దేవుని వాక్యమును చదువుటలో విఫలమైనామని వివరిస్తుంది లేక వాక్యమును అంగీకరించుటలో విఫలమైనాము లేక రెంటిలో విఫలమైనాము. ఈ కథయందు, దేవాలయము యొద్ద ఉన్న యూదా సహోదరులు ఈ పరిసయ్యుడు మరియు సుంకరి. మొదటిసారి దేవుని యొద్దకు వచ్చు ఎవరైనా వారు పాపి కావచ్చు లేకపోవచ్చు. ఒకడు గర్వముతో ఉన్నాడు; మరొకరు పశ్చాత్తాపముతో ఉన్నాడు. ఇది పాఠం. ఈ ఉపమానమును యేసు సిలువకు ముందుటిది, అపొస్తలుల కార్యముల పుస్తకము, గొప్ప ఆజ్ఞ, పెంతెకొస్తు దినము, సువార్త ప్రకటించుట, మరియు సంఘము అను వీటన్నిటికి ముందుగా చెప్పబడినది. ఈ సంఘటన రక్షణను గూర్చినది కాదు. యేసు దీనితో తెలియపర్చబడలేదు, ఆయన

అవసరమును లేక ఈ కథలో ప్రస్తావించనూ లేదు!.

బాప్తిస్మము పాపులను సిలువతో కలుపుతుంది. రోమీయులకు 6:3ను చదువుము. ఈ కార్యములో మనము క్రీస్తు రక్తముతో కలుపబడుచున్నాము; ఒక క్రైస్తవుడు కానివాడు చేయగలిగినది ఈ భూమిపైన ఈ స్థలమునందు మాత్రమే. కావున, ఇది సంఘము యొక్క ఒక అర్థములేని ఆచారంగా తగ్గించబడకూడదు.

యేసు పరలోకమునకు వెళ్ళిన తరువాత, ఒక బాప్తిస్మము పొందని క్రైస్తవుడు లేఖనములకు అన్యుడుగా ఉన్నాడు. మొదటి శతాబ్దపు సంఘ చరిత్రకు కూడ అది అన్యముగా ఉంది. రక్షణయందు బాప్తిస్మము ఒక ముఖ్యమైన కార్యము. యేసు తన గొప్ప ఆజ్ఞలో బాప్తిస్మమును ఉంచాడు (మార్కు 16:15, 16). తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు మరియు పరిశుద్ధాత్మ యొక్క నామములోనికి పాపులు బాప్తిస్మము పొందియున్నారు (మత్తయి 28:18–20). సువార్త సందేశము యొక్క హృదయము క్రీస్తు యొక్క మరణము, సమాధి, మరియు పునరుత్థానము (1 కొరింథీయులకు 15:1–4); పాపులు ఆయన మరణము, సమాధి మరియు పునరుత్థానములోనికి బాప్తిస్మము పొందియున్నారు (రోమీయులకు 6:3–6; కొలస్సయులకు 2:12). బాప్తిస్మమందు ఒకడు ప్రభువుని అంగీకరించి మరియు ఆయనను ధరించుకొంటున్నాడు (గలతీయులకు 3:26–28). లేఖనానుసారమైన బాప్తిస్మమందు ఒక పాపి ఒక క్రైస్తవుడగుచున్నాడు (అపొస్తలుల కార్యములు 2:38).

బాప్తిస్మమనునది మానవుని యొక్క ప్రశంసించదగిన ఒక పని కాదు, కాని దేవుని యొక్క పని. ప్రతి పాపి వినాలి, విశ్వసించాలి, మారుమనస్సు పొందాలి, మరియు యేసును ఒప్పుకోవాలి. ఈ విషయములను నా కొరకు ఎవరూ చేయలేరు, కాని ఎవరో ఒకరు నాకు బాప్తిస్మము యివ్వవలయును! పాపులు, అక్షరార్థంగా, "బాప్తిస్మము పొందుదురు." పండ్రెండుమంది పురుషులు ఎఫెస్సులో పౌలు చేత "బాప్తిస్మము పొందారు," ఎందువలన అనగా వారు సరియైన బాప్తిస్మము పొందియుండలేదు (అపొస్తలుల కార్యములు 19:1–7). బాప్తిస్మము ముఖ్యమైనదని, అది సరియైన విధముగా జరిగించబడాలని పౌలు విశ్వసించాడు.

బాప్తిస్మము రక్షించును (1 పేతురు 3:20, 21). పెంతెకొస్తు దినమున యూదులు బాప్తిస్మము పొందవలసిన అవసరము కలిగియున్నారు (అపొస్తలుల కార్యములు 2). ఉన్నత హోదా కలిగిన ఐతియొపియుడు కూడ బాప్తిస్మము పొందవలసియున్నాడు (అపొస్తలుల కార్యములు 8:26–40). పౌలు కూడా బాప్తిస్మము పొందవలసినవాడై ఉన్నాడు (అపొస్తలుల కార్యములు 9; 22:16). అన్యుడైన (యూదుడు కాదు) కొర్నేలీ, బాప్తిస్మము పొందవలసియుండెను (అపొస్తలుల కార్యములు 10). ఈ వివరములన్నీ చదివిన తరువాత, లెక్క ఒప్పచెప్పవలసినవారికి బాప్తిస్మం అవసరం లేదని ఎవరు తీర్మానించగలరు?

## సిలువ వేయబడిన జీవితం

సిలువ వేయబడిన జీవితంలో సిలువ ఫలితమిస్తుంది. "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, కాని క్రీస్తే నాయందు జీవించుచున్నాడు ..." అని పౌలు అన్నాడు (గలతీయులకు 2:20, 21). యేసు మరణమును మరణించక ముందు, జీవితమును జీవించాడు. రక్షణ ఉచితమే కాని, మనకు కలిగినదంతయు దానికి తగులబడిగా ఉంది - మన జీవితాలు కూడ! చరిత్రాత్మకమైన భావనతో, యేసు లేచాడు; పరిశుద్ధమైన భావంతో, ఆయన యింకా సిలువ పై ఉన్నాడు. సిలువ ద్వారా సంఘం ఉనికిలోనికి వచ్చింది మరియు జీవితములను సిలువ వ్యక్తపరచింది. పౌలు కొలస్సయులకు 3:1-4నందు వివరించిన విధంగా, మనం సిలువ యొద్దకు వస్తాం మరియు సిలువ దగ్గర జీవిస్తాం.

సిలువ వేయబడిన సేవకులు సిలువవేయబడిన రక్షకున్ని చాలా చక్కగా తెలియపరచగలరు. యేసు మనలను మరణించుటకు పిలుస్తున్నాడు. పౌలు అనుదినము చచ్చాడు (1 కొరింథీయులకు 15:31). చనిపోవుటకు సంఘం ధైర్యం కలిగియున్నయెడల మాత్రమే ఎలాగు జీవించాలో నేర్చుకోగలదు. యేసు రక్షించుటకు వచ్చిన లోకంవలె క్రైస్తవులు ఉండరాదు, కాని లోకమును రక్షించుటకు చనిపోయిన క్రీస్తువలె ఉండాలి. ఒకడు ఏమిగా జీవిస్తున్నాడో అదే అతడు *నిజానికి* కలిగియున్న బైబిలు. నీ దినములోని మొదటి ఫలమును, వారములోని మొదటి దినమును, నీ చెల్లింపులో మొదటి భాగమును, మరియు నీ హృదయములోని మొదటి స్థలమును దేవునికి యివ్వు.

విధేయతతో కూడిన విశ్వాసమును, రక్త గ్రంథమును, రక్తంతో కొనిన సంఘమును, జ్ఞాపకార్థమైన ప్రభు రాత్రి భోజనమును, లేక బాప్తిస్మమును నీవు నిర్లక్ష్యం చేసినయెడల నిన్ను సిలువతో కలుపుటకు ఏమియు మిగిలియుండదు.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*